రాజీనామా

త్తగిన యోగ్యత ఉండీకూడా అదివరకు బాలాశాలం డిమాన్‌స్ట్రేటరుగా ఉండిపోయిన శశిభూషణం లెక్చరరు అయేడంటే అందుకు కాలేజీలోని అందరూ తమకే ఏదోగౌరవం జరిగినట్లుగా సంతోషించేరు. అయితే ఇతరులకి కలిగిన సంతోషం అతనికి కలిగిందో లేదో అనుమానమే ఏమంటే అతను బాలాశాలం క్రితమే ఆశ విడిచిపెట్టుకొన్నాడు పైగా ఏకాకి; పెళ్ళిపేరయిన రెండేళ్ళకే భార్య పోయిందని కొందరూ, అసలు పెళ్ళి చేసుకోలేదని కొందరూ, అతనినిగురించి చెప్తూఉంటారు అంతేగాని అతని పుట్టుపూర్వోత్తర చరిత్ర సమగ్రంగా తెలిసిన వాళ్ళెవరూ ఉన్నట్టు కనబడదు.

అతని గతచరిత్ర ఏమయినా ప్రస్తుతం మాత్రం ఒంటరిగా ఉంటున్నాడు. ఒకచిన్న డాబాయింట్లో కాపురం ఉద్యోగంలో ప్రకటించిన ఒకటి రెండు సంవత్సరాలు హోటలులో భోంచేసేడుగాని తర్వాత వాళ్ళు కట్టివాడి సహాయంతో స్వయం పాకమే.

అతనితోడి లెక్చరర్లుగాని, ఎవరయినా విద్యార్థులుగాని, ఏ సమయంలో వచ్చినా, ఏదో చదువుకొనే కనిపించేవాడు తాను పైన్న లెక్చరరుగా పని చేస్తున్నా, అపాఠం చెప్పిన రెండు గంటలు విడా రోజంతా ఏదో జనరల్ లైబ్రరీలోని వేదాంత గ్రంథాలూ మధ్య మధ్యను ఏదో కవల చదువుకొంటూఉండేవాడు ఏవేవో కొన్ని ఇంగ్లీషు నాటకాలు తెలుగు చేసేడనీ, కొన్ని సంస్కృత నాటకాలను ఆంగ్లంలోకి అనువదించేడనీ ప్రతీతి. అంతేకాని అతని పేరున పుస్తకాలు ఏవీ కనబడవు పత్రికలలోనయినా అతని పేరు ఈ పదిహేను సంవత్సరాల మధ్యకూ కనబడిందనడానికి దాఖలాలేదు

ఇంటిగురించిగాని, వ్యక్తిగురించిగాని, తమలాగ, విత్తం ఏదో పెద్దమనుష్యులను ఎదుర్కొంటున్నట్లు మాట్లాడకపోవడమేమో అన్న ఈర్ష్యవల్లనో, లేక కేవలం తెలుగుకోవాలన్న సామాన్య కుతూహలం వల్లనో, అతనితోడి ఉద్యోగులు ఎన్నో రకాలుగా కదిల్చి చూసేవారు. కాని, ఏమీ ఫలితంఉండేదికాదు. అన్ని విషయాలలోనూ అంత మేధాశక్తి ప్రదర్శించేవాడు. అంతస్పష్టంగా ఉద్రేకరహితంగా చర్చించగలిగేవాడు తనకు సంబంధించిన విషయాలు వచ్చినప్పుడు మాత్రం, ఏమిటో తనకే తెలియనివాడులా ఉండేవాడు అంతగా ఎవరయినా మరి విలవదీసి ప్రశ్నించితే, 'పరి, మనమాటకేంలెండి, ఆనందసాగరంలో ఒక బిందువు లాటి జన్మం, కాని చూడండి, ప్రపంచమొత్తంమీద ఇంతముఖ్యమయిన ఈ సమస్యగురించి ఆలోచిస్తున్న వాళ్ళెంతమంది ఉంటారంటారు?" అంటూ అంతుకొరకని, ఏ వైజ్ఞానిక సమస్యనో ఆధారమాత్రంగా అందిపుచ్చుకొనేవాడు దాంతో ఆవకలిమనిషి, ఇక తరోజా పాంతయి రేన్న రోజొచ్చినా, ఈ ధోరణికి తుది ఉన్నది పోవలసిందే. శశిభూషణం మాత్రం తనకే తెలియని మందహాసంతో అదివరకు ఏ పేటలో ఏ, పంక్తికనగర ఆపేడో అక్కడనుండి మొదలుపెట్టి తన చదువు కొనసాగించేవాడు

ఇల్లా ఒకరికి తన వూచీలేకుండా, తనకి ఒకరి ప్రేమ్యం లేకుండా, గడిచిపోయే భూషణం జీవితంలో కొత్త ప్రకరణం ఆరంభమయింది. కాలేజీలో ఇంటర్మీడియేటులో వాణి ప్రవేశించినప్పటి నుండి ఉదయం పారపాటు, కొత్తగోజు ఆరంభం అవడం అమె ప్రవేశించిన నాటి నుండి కాదు, ఆ సాయంత్రం ఆమె మొట్టమొదటిమారుగా అతనికంట పడినప్పటి నుండి

అతను పార్కులో ఒకమూల కూచుని మీద కూర్చొని, లైబ్రరికి సరికొత్తగా వచ్చిన, తాను చాలా కాలంనుండి చదవాలనుకొంటున్న పుస్తకం చదవడమూ చదవకపోవడమూ అన్నట్లుగా అల్లాల్లా చేతిలో తిరగవేస్తూ మధ్యమధ్య ఒకటి రెండు వాక్యాలు చదువుకూ, అవి ఇష్టమైతే చదవకూడదనుకొంటూ, నాకు శుక్రవారం కావడం, కని ఆదివారాలు రెండుకోణాలూ, హాయిగా చదువుకొందికి వీలు దక్కాయి మనసులో మూడు కాలపు మార్పు జ్ఞాపకం తెచ్చుకొని ఆనందిస్తున్న పక్షుల్లుంది రేడియోనుంచివచ్చే సంగీతం అతన్ని పుస్తకాన్ని మరిచిపోయేటంతగా ఆకర్షించక పోయినా, తనంతటతానే, ఇప్పుడేదో కాస్తవాచినిగా తిరగవెయ్యడం అయిందికదా, ఈరాత్రి రేపు ఎల్లుండి చదువుకోవచ్చునన్న ధీరతో పుస్తకం మడిచి సంగీతం వినడంలో నిమగ్నుడయ్యేడు—

అంతవరకూ అవుతున్న కీర్తన అయిపోయి శంకరాభరణం రాగంఆరంభమైంది వినకపోతేకాల్లో కాలేజీలో తాను చదువుకొనేటప్పుడు వద్యపతవానికి రెండిందబహుమతి పొందింది ఈరాగం మూలానే అప్పటికి తనకి నిదంగా తాను పద్యాలు పూరేది ఫలానారాగమనే తెలీదు. అందరూ శంకరాభరణం అంటే తనూ అదే పద్యాన్నాడు, తరువాత మరికొన్ని రాగాలు కూడా పాడకంచేస్తే చేసేవుగా; ఏమయినా శంకరాభరణం తన స్వంతరాగం మిత్రులు అరోజుల్లో ఏమయ్యానిన్ను శశిభూషణం అనడంకంటే శంకరాభరణం అనడం బాగుంటుందేమో అంటే, ఏమీ కాని తనసంగీతం ఇంతపని చెయ్యగలగడం అతనికి చాలా ఉత్సాహంగా ఉండేది.

రాగం మంచి రసపట్టులో ఉండగా రేడియోస్టేషన్ మూసేసేరు ఏదో వార్తలు కాబోలు అపటే వినిపించుకోవాలని లేకపోవడం చేతనూ, తాను అతి తన్మయుడై వింటున్న సంగీతానికి అడ్డు తగలడం చేతనూ, అతని క్రమపహరాలను తాకుతున్న ధ్వని తరంగాలు ఏదో బాధగానే ఉన్నాయిగాని లేకపోయినా అర్థం కావడంలేదు—

అటువంటి సమయంలో పక్కగదిలో ఉన్న ఇంకొక రెడియోనుచ్చి కూర్చున్నారు యువకుడు అమ్మాయిలు అందులో ఇద్దరిని తనకు బాగా తెలుసును. సుభద్ర ఫిజిక్స్ బి. యస్ సి, సుశీల కెమిస్ట్రీ బి యస్. సీ చదువుతున్నారు. మొదట్లో తాను ఈ ప్రాంతంలో కూర్చున్నాడని ఇటు రావడానికి మొగమాట పడినా, మరొక్కడు ఖాళీగా వెంచీ లేకపోవడంవల్ల తప్పనిసరిగావచ్చి కూర్చున్నారు.

బిగ్గరగా తనకు వినబడేలాగు ఏమీ మాట్లాడకూడ దనుకొన్నారు కాబోలు ఏమీ ధ్వనిలేదు కాని, కొద్దిసేపటిలోనే సుభద్రా సుశీలల చర్చ చీరల రంగుదగ్గర నుండి భారత రాజకీయాలవరకూ వ్యాపించింది,

కాని శశిభూషణానికి ఆ దర్శిలో మాటలుకూడా అర్థమవుతున్నట్టు లేదు. అతని దృష్టిఅంతా ఆ తెల్లచీర కట్టుకొని ఉన్న సూదర అమ్మాయిమీద కేంద్రీకృతమయిఉంది. అప్పుడప్పుడు ఆ తెల్లని చిన్ని మల్లెమొగ్గలవంటి పలువరుస కనబడేలాగ, సులక రాళ్ళమీద గలగల ప్రవహించే సెలయేటిధ్వని వంటి ధ్వనితోగాని ఆమె నవ్వుతూ ఉండక పోయేటట్లయితే, ఆ స్వచ్ఛమయిన శరీరచ్ఛాయన, ఆ అమర్చినట్టున్న అంగ సౌష్టవాన్ని చూసి దంతపుర్రగ్రహం అనుకొంటి కి ఎక్కువ పనికాకం ఉండేది భూషణానికి తాను, అమ్మాయివంక లేచి పారి చూడడం అసందర్భమయిన పని గా తోచింది మొగం రెండవప్రక్క తిప్పకొని సమీపంలోఉన్న పార్టు తిరుగడు

శ్రీ పంతుల శ్రీరామశాస్త్రి

పువ్వులను చూడడంలో దృష్టిని నిలుపుతూ అనుకొన్నాడు కాని, కినిమాల్లో తాను చిత్రమయిన ఫోటోగ్రఫీ ప్రభావంవల్ల చూసినట్లుగా, అతడు చూస్తున్న పువ్వుమధ్య ఆ అమ్మాయి మొగమే ఆ తెల్లని పలువరుసే, కనిపించ సాగేయి ఆ రకంగా పిక్కటిల్లుగా గడిచి లోపుకే మళ్ళీ ఆ కల కలుగనే వవ్వు వినిపించింది అతని ప్రయత్నం లేకుండానే కాదు, అతనికి తెలియకుండానే అతని మొగం వాళ్ళవంకకి తిరిగింది ఇంతాటికంటె ఒకరికి ఒకరు దగ్గరగా కూర్చొని సుశీలా సుభద్రలు ఏకాంతంగా మాట్లాడుకొంటున్నారు, ఆ అమ్మాయి పూర్తిగా తనవంక తిరిగిరాకుండా, మూడు వంతులు మొగం కనబడేలాగ తిరిగి, దూరాన ఉన్న జనసమూహాన్ని పువ్వులనూ ఒక్కతీరుగా కాలం చూసి, తన కొద్దిగా ఎత్తి సేపూల రంగులను, ఆకారాలను చూడ్డంలో తన్మయురాలయింది, ఈ మూడు శశిభూషణం క్రిందటిమారు ఉన్న తొందరగా ధైర్యం లేకుండా చూడగలిగేడ ఇందాకా చూడ్డంలో కేవలం శరీరచ్ఛాయనూ తలువరుసనీ మాత్రమే గమనించాడు 'ఓహో, ఆకనుబొమ్మలు, ఆ సోగకళ్ళు, అవి తనకి ఎంచేతో కొత్తగా కనిపించడంలేదు. వాటిలో, అవి, తన ఏమిటో.. ఊహం ఆ పైపెదవి చిన్న వంపు, ఆ మూడిముక్కు, మరొక్కమారు నవ్వితే ఎంత బాగుండును!

అరరే లేచిపోతున్నారే, ఈ ఏమిటే బాణీ, లేలే, ఆ మేఘాలమీద తావర పువ్వులో కూర్చొని విహరిస్తున్న ఆ సరస్వతీ దేవివని కలలు కంటున్నదేమో, అసలు దాని చదువు మానిపించి తీసుకొనిరావడం మనదే పొరపాటు" అంది సుభద్ర. సుశీల "అయితేంలే, అది మనతో ఏమయినా మాట్లాడితేకదూ, అలా ఏదో మనవాసనకి నవ్వుకొంటూ మేఘాలనంక చూస్తూ, ఇంగ్లీషుపాటకం నోట్సు కంఠతా పెట్టిస్తుంది" అంటూ జేవదీసుకు పోయేరు.

శశిభూషణానికి మరి కూర్చోవాలని పించలేదు. వెంటనే లేచి, నిలబడ్డాడు గాని, అంతలో తనకే మొగమాటతోచింది, ఎవళ్ళు ఏమనుకుంటారో అని తాకేమిటి, ఈ విధంగా తను విద్యార్థినులవెంట పడి పడపడ మేమిటి? అంతలో ఇన్ని సంవత్సరాలు ప్రవచంలో స్త్రీలంటూ ఉంటారన్న ప్రసక్తే లేకుండా ఉండిన తాను అమాంతంగా ఈ విధంగా తయారవడమా?

మళ్ళీ కూర్చున్నాడు కాని తన పంతానికి తనకే అగ్రహం వచ్చి విసురుగా లేచి నడకసాగించేడు. ఏం తనంటిట తాను తన చిత్తం వచ్చినప్పుడు పార్కుకి వచ్చి పోవడానికి తనకి హక్కులేదా? ఇప్పుడు రోడ్డుమీద ఎందరు నడుస్తున్నారు కాదు తాను వాళ్ళందరివంటా నడిచేటి అర్థమవుతుందా? ఊహం తనదారి తనదారి.

అరరే, తాను ఎంత గొప్పవాడరగా నడిచేడో తనకంటె అంత ముందు బయలు దేరిన వాళ్ళు ఇంకా ఇక్కడే ఉన్నారు ఇప్పుడు మరి నడకనడి తగ్గించడం బాగుండదు. కాని దాటిపోవడమా? ఏదైనా కిల్లీషాపుదగ్గర ఒకక్షణం ఆగి మళ్ళీ నడిస్తే, ఊహం అంతకంటె దాటిపోవడమే మేలు

తాడనుకొన్నది పేరు, జరిగింది పేరు, దాటిపోయాడుగా సుశీల, సుభద్ర నమస్కారం మాష్టరుగారూ అంటూ కలిసి నడవసాగేరు అయితే వాళ్ళింతసేపూ తనను గమనిస్తూనే ఉన్నారనమాట! ఎంత పరువుతక్కువపని తనమానతను పుస్తకంలో మలిచుకుంటే ఈ సోదంతా లేకపోవును

అయితే ఇదంతా కేవలగాధరూపమే గాని, వాళ్ళిద్దరూ మహాదవకాశంగానే భావిస్తున్నట్టున్నారు. వాళ్ళగతపరిణతుల గొడవా, ప్రస్తుతపు చదువుల సాదానిడీ, కొన్నికొన్ని నోట్సులు రాసుకోలేకపోవడమూ, మరికొన్ని పుస్తకాలు దొరకకపోవడమూ, తనవద్దనున్న కొన్ని పుస్తకాలు ఒక్కమారు పట్టుకొచ్చి చదువుకోందికి వీలుందో లేదో తెలుసుకోవడమూ పెంద లయిన అయాప్రసంగంతో శశిభూషణం తనయింటికి అడ్డుదారి తిరగవలసిన విధి వచ్చింది వాళ్ళు మళ్ళీ నమస్కారంచేసి, తన మనస్సుల్లో కలుగుతుంటే పెడుతూన్న ప్రశ్నకి సమాధానం అన్నట్లుగా మరి

(15వ పేజీ చూడుడు)

భారతీయ వాణిజ్య సంఘముల ఫెడరేషన్ 23 వ వార్షికసభను గత శనివారంనాడు పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు ప్రారంభించుచు నెహ్రూ కనుగా కుర్చీలో డఫెడేషన్ అధ్యక్షుడు తులసీదాసు కలూవాడ్ కూడా కూర్చుని ఉన్నారు

అమెరికా పోస్టల్ సంస్థ ప్రతినిధివర్గంలో అధ్యక్షుడు ట్రూమన్ గోష్టి

సంవత్సరాదిసార్థక్యం

(1 వ పేజీ తరువాయి)

మయ్యేది ఇవాళనే! మనరైతులు కష్టపడి పండించిన ఫలధాన్యాలను ఇతర పంటలను భగవన్నివేదనము చేసి ఉపయోగించడం మొదలు పెట్టేది ఇవేళనే! ఇక మా హుకార్లు పాతలెక్కల పుస్తకాలన్నీ కట్టిపెట్టి కొత్త దస్త్రాలు తెరిచేది ఇవేళనే! చూచారా ఇది ఎలాంటి రోజో. సంక్రాంతితో మన మిత్రుడు అంటే సూర్యుడు మనకు నన్నిహితుడైనాడు. శివరాత్రితో చలి "శివా శివా" అంటూ కాలికి బుద్ధి చెప్పింది. ఇక సంవత్సరాదితో కొత్త యుగం ప్రారంభమౌతోంది.

ప్రతి ఏడూ లాగానే ఈ యేడు కూడ ఏదో శాస్త్ర వేప ప్రసాదం తిని, మధ్యాన్నం గారెలుబూరెలు వేసికొని భోంచేసి, కొత్త బట్టలు కట్టుకొని పండుగను గడిపేస్తే అర్థంలేదు. ఈ యేడు మనమంతా ఒక ప్రతిన బూనాలి. చెట్లఆకులు రాలిపోయినట్లే మన నాయకులు చాలామంది చనిపోతున్నారు మన గాంధి కాత పోయాడు. మొన్ననే చెళ్లపిళ్ల కాత పోయాడు. నేతాజీబోసు, వాళ్ల న్నయ్య శరత్‌బోసు అందరూ పోయారు. ఇలాగే చాలా మంది పోతున్నారు. చెట్ల ఆకులన్నీ రాలిపోయి చిగురు పట్టకపోతే చెట్లు మోడైపోవూ? అందుకని మళ్లీ చిగిర్చడం ప్రకృతి ధర్మం. అల్లా చిగిర్చినవాటికి నీళ్లు అవి పోసి పెంచితే మళ్లీ కాయలు, పండ్లూ కాస్తాయి. మనంకూడ ఆ చిగురుల్లాగే పెరిగి పెద్దవాళ్లమై, దేశాన్ని ఉద్ధరించాలి. మనలో కొందరు నాయకులవ్వాలి. ఇంకా ఇంకా. అందుకని మనం ఇప్పట్నుంచే బాగా చదువుకొంటూ దేశభక్తి అనీ అలవాటు చేసుకోవాలి మనం పట్టవలసిన ప్రతిజ్ఞ ఇదీ మరి. మన ప్రతిజ్ఞ నెరవేర్చుకోడానికి మన పెద్దవాళ్లు చక్కా తోడ్పడుతారు. ఇలా ప్రతిజ్ఞపట్టి, ప్రయత్నంచేస్తేనే మనం ఈవేళ జరిపే పండుగ సార్థకమైనట్లు లేకపోతే వ్యర్థమైనట్లు. మరి సార్థకంచేస్తారో నిరర్థకం చేస్తారో మీ చేతుల్లోనే ఉంది.

జైహింద్.

తెలుగు
విజ్ఞాన సర్వస్వము

విద్యార్థులకు వేల్పుటావు జిజ్ఞాసువులకు కల్పతరువు సకలశాస్త్రములకును సకల కళలకును సంబంధించిన వైజ్ఞానిక విషయము లిందుగలవు పుస్తక భాండాగారములందే కాక ప్రతియింట నుండదగినది

12 సంపుటములు
1950 లో రెండు సంపుటములును
1954 సరికి తక్కిన 10 సంపుటములును
ప్రకటితము లగును

సంకల్పము —

10,000 పుటలు
విడిగా సంపుటము 1 కి వెల రూ 25 లు
ముందుగా చెల్లించువారికి
12 సంపుటముల వెల రూ 250 లు

తెలుగువారికి సకల విద్యలను గూర్చి జిజ్ఞాస కలిగించి వారి బుద్ధి వికసి తజేసి వారి సంస్కృతి సంపదాభివృద్ధికి కావలసిన విజ్ఞాన మందజేసి ఇంతకు అధికముగా తెలిసికొనగోరినవారికి మార్గము చూపి చుటే ఈ విజ్ఞాన సర్వస్వ ప్రకాశకుల సంకల్పము

— రచనా విధానము —

ఇ తరకమున గల విజ్ఞాన సర్వస్వములం సకల విషయములను అకారాదిగా వివరించినవి ఈ విజ్ఞాన సర్వస్వ రచనా విధానము దుకొంతవరకును భిన్నమైనది ఒకొక్క సంపుటము దు ఒకొక్క జాతీయ విషయముల నెత్తుకొని ప్రధాన విషయములను అమూలాగ్రము సంగ్రహించి వ్యాసరూపమున మొదట వివరించి పిమ్మట ఆ వ్యాసము నకు చెందిన విషయములన్నీ అకారాదిగా ప్రత్యేకించి తెలియజేయునదును

— సంపుటముల వివరణము —

1 జీవశాస్త్రము
2 శాస్త్రీయ వైద్యము దేశీయ వైద్యశాస్త్రములు
3 గణితము, ఖగోళశాస్త్రము
4 పదార్థ విజ్ఞానము; రసాయనశాస్త్రము
5 శిల్పము శాస్త్ర యంత్ర నిర్మాణము, పారిశ్రామిక విద్య
6 వ్యవసాయము ఆడవు విద్య పశువైద్యము
7 లలితకళలు, భాషలు సాహిత్యములు విద్యా శిక్షణము
8 మతములు, ఆధ్యాత్మిక తత్త్వములు మనస్శాస్త్రము, నీతివిద్య
9 భూగోళశాస్త్రము వాణిజ్యము అర్థశాస్త్రము
10 చరిత్ర, రాజనీతి
11 సాంఘిక విషయములు; ధర్మశాస్త్రము, ప్రజారక్షక విధానము
12. తెలుగుదేశము చరిత్ర భాష సారస్వతము సంస్కృతి

— మనవి —

దీనిని రచించుటకు 12 లక్షలు కావలెను 1000 మంది రచయితల తోడ్పాటు కావలెను మద్రాసు ప్రభుత్వమువారు పాలుకు లక్ష చొప్పున రెండు వత్సరములు ధనసాహాయ్యము చేయుటకు వాగ్దానమిచ్చి ఒక లక్ష క్రిందటి సంవత్సరమిచ్చిరి ఐతే సమితివారు ఇతరులనుండి సేకరించిన మొత్తమునకు రెండితలక చేరి అధిక మొయరు గనుక సమితివారు 3 లక్షల 50 వేల రూపాయలు సంపాదించవలసి యున్నది భాషాభిమానులు ధనవంతులు సమితివారికి తోడ్పడి ఈ మహోద్యమము ఫలింపజేతురు గాక!

— ప్రకాశకులు —

తెలుగు భాషా సమితి

27, యూనివర్సిటీ భవనము, ట్రిప్లికేను,
మద్రాసు

ఊహా చిత్రం:

పూజారి

ఆ అంధకార పూరితమైన రాత్రియందు నుస్పష్టంగా దృశ్యమాన మవుతున్న ఉజ్వలమార్గం మానవత్వ మందిరంవరకూ సమాప్తమవుతుంది. ఆ మందిరాన్ని చేరాలని ఎంతోమంది మానవులు ప్రయత్నించారు. కాని ప్రకృతి బంధకాలు తమ మార్గమన్తుండి దూరంగా పొమ్మని ఒత్తిడి చేసినాయి

ఈ మానవి తన అస్థిపంజరంలో ఎంత శక్తిని ఘనీభవింప చేశాడోగాని, అవిరామంగా కర్రపోలేసుకొంటూ దృఢగతితో ఆ మార్గానే ప్రయోగమిస్తున్నాడు. తన శారీరక బాధనూడ ఆతనిని నిశ్చయునిని చేయజాలకపోతూన్నది ఆతడు కాంతి ప్రకాశాన్ని పూని లక్ష్యాన్ని చేరుకోటానికి తనకంపితి పాదపద్మాలను మార్గాన వడిపిస్తున్నాడు ఆతని జీవితలక్ష్యం మానవత్వ మందిరప్రవేశమే

అదిగో! ఆశ్చర్యరూపుడైన మనవుడు ఆ మార్గాన తీవ్రగతితో ముందుకు పొగిపోతున్నాడు ఇంత పరిశ్రమ చేస్తు

శ్రీ ఏనిశెట్టి సూర్యనారాయణ

న్నా ఆతని శరీరంమీద ఒక్క వెంట్రుక చుక్కైనా కూడావడంలేదు. నిరాధి మిక్కిలి శాంతం, సౌమ్యత ఆతని ముఖం నుండి ఉట్టిపడుతున్నాయి.

కాని అదేం లేదో ప్రపంచం! అంధకారంలో నుండి ఈ మానవునిపై పూనుకు వస్తుంది. ఆకలిమీ ఈశ్వరశక్తికాదుగదా? ఔను, ఈశ్వరశక్తే! మానవుణ్ణి పరిహసించిందీ ఆంధ్రే! ఆతనితో సంభాషిస్తున్నది గూడాను.

శక్తి: ఓ అపరిచితుడా, నీవెవరవు?

మానవుడు: నేను మానవి యొక్క ఒక తుచ్ఛనేవకుణ్ణి దేవీ!

శక్తి: అయితే ఇలా ఎక్కడికి పోతున్నావ్?

మానవుడు ఈ శరీరాన్ని మానవికి బలి యివ్వటానికి!

శక్తి: అయితే ఆ మందిరం దాకా పోతావా?

మానవ ఔనమ్మా!

శక్తి: కాని, నీకక్కడికి చేరటం కష్టం అక్కడ దానవి తాండవిస్తూంది.

మానవ: విజ్ఞా, నేనక్కడికి తప్పక చేరుతానమ్మా! చూడు జాచేతులలో సత్యం, అహింస అనే రెండు ఖడ్గాలున్నాయి. వీటిముందు ఎవరు నిలవగలరు తల్లీ?

శక్తి: కాని నీవు దానవిని జయిస్తానికి అశక్తుడవు. బహుశా నీవీ ఖడ్గాలను మార్గమధ్యంలోనే పోగొట్టుకుంటావేమో!

మానవ లేదమ్మా! అలా ఎప్పటికీ జరగదు. నన్ను ఈ మార్గాన్నుండి తొలగించగల శక్తి ఈ ప్రపంచంలోనే లేదు చూడు, నా అహింసా ఖడ్గం ఎంత ప్రకాశిస్తూందో! ఇది అప్రతిహతం. దీని ప్రభావం వల్ల శత్రువులు మిత్రులౌతారు ఇదిగో నాసత్యమనే ఖడ్గం. దీని ప్రయోగంతో దానవి నామార్గాన్ని విడిచక్కగా కాలికి బుద్ధి చెపుతుంది అప్పుడు నా మార్గం సుగమం ఔతుంది నేను స్వేచ్ఛగా నా యిష్టదేవతకు ఆత్మసమర్పణం చేయగలంటా

శక్తి అయితే నీకు పరిపూర్ణాత్మ విశ్వాసం ఉందిగదూ?

మానవుడు: ఆత్మవిశ్వాసం లేకుండా ఎవరమ్మా నీవు తపస్సులో సఫలీకృతులు కాలేదు నాకు నామీద పూర్తివిశ్వాసం ఉంది అన్నిటికంటె ఎక్కువ విశ్వాసం నన్ను కార్యసాధనకోసం సృజించిన భగవంతునిమీద ఉంది

శక్తి నీవు తప్పక సఫల మనోరథుడవవుతావు ఇదిగో, నా సత్యాగ్రహ ఖడ్గాన్నిగూడ తీసుకో మార్గంలో అవసరాన్ని బట్టి వీడ్చుకుంటుంది ఇక ఆలస్యం చేయకోకు పద.

మానవ నమస్కారం తల్లీ!

శక్తి ఏ కోరికలూ ఫలసిద్ధిగలవు

* * *

దానవి ఎంత భయంకరంగా ఉంది! ఎటిత భీభత్స దృశ్యం! పల్లవి శరీరం, నిండినిప్పులలాగా కళ్లు, విరబోసుకున్న పెంట్రుకలూ రక్తప్లావితమై క్రేలాడు జిహ్వ, కంఠంలో పుర్రెలమాల, చేతిలో కత్తి. అయితే ఈ రూపాన్ని మాచి భయపడవా? ప్రాణభయంతో కర్తవ్యత్యాగం చెయ్యవా? ఈ స్వల్పబాధను చూచి నాయజ్ఞదేవుని ఆజ్ఞ నుల్లంఘించగలా? ఎప్పటికీ! అల్లా చెయ్యను. ప్రపంచంలో ఏశక్తి నన్ను కార్యవిముఖుణ్ణి చేయజాలదు. నేను మందిరాన్ని చేరి తీరతా-మానవుడు ఇలా ఆలోచిస్తూ పురోగమిస్తున్నాడు. ఆతని ముఖాన్ని సౌమ్యత మరింత ప్రకాశిస్తోంది.

* * *

మహోత్కృష్టమైన ఆ వృద్ధుడు మందిరాన్ని సమీపించాడు దేవతలు పుష్పవృష్టిని కురిపించారు శంఖాలు పూరించారు 'జయ జయ' నాదం భూనభోంతరాళంలో నిక్కటిల్లింది.

తాండవ నృత్యం చేస్తున్న దానవి తన రక్తపద్మళ నేత్రాలతో ఆతన్ని చూచింది పత్యేకము, అహింస అనే ఖడ్గాలను చూచి జంకేటట్లుగా కనపించింది కాని దానవిగా అది భయంకర నినాదంచేసింది మహాత్ముడు శాంతాన్ని వీడలేదు తన జీవితాన్ని హృదయ పీఠాన్ని నిలిపి ఆరాధిస్తూనే ఉన్నాడు

దానవి ముఖాన్నుండి కర్కశస్వరం వెలువడ్డది—మానవుడా! ఇక్కడి మండి వెళ్లి, లేకపోతే నా క్రోధానలంలో నీప్రాణాలను ఆహుతివ్వాల్సి వస్తూంది—మహాత్ముని ముఖాన్నుండి మా ధుర్యం ఉట్టిపడ్డది— దేవీ! నేను మానవుణ్ణి అమానవ మందిరంలోకి పోయి దేవునికి జత్మసమర్పణం చేస్తా నామార్గావరోధం చేయడం నీకు తగదు

దానవి:—నా పేరు తెలుసా? దానవి! మానవులే నా భోజనం ఈ మందిరంలో అడుగు పెట్టడానికి ఏమానవునికిన్నీ శక్తి లేదు నీవు తిరిగిపో, లేకపోతే నిన్నుగూడ నా ఆహారం చేసుకొంటా

మానవ — తెలుసుదేవీ! నాకు ప్రాణభయంలేదు నా కర్తవ్యమే నాకు ప్రత్యక్షమవుతున్నది ఆహా నాదేవుడు ఎంతసుందరంగా ఉన్నాడు! ఎంత తేజస్సు! కోటి సూర్యప్రభగూడ దీనికి సాటిరాదు

అని పలుకుతూ మహాత్ముడు మందిరంలో అడుగుపెట్టాడు పశ్చాత్తాపం ఖడ్గాలముందు దానవి కాలు నిలుపులేక పోయింది కళ్ళు మిరుమిట్లు చెందినట్లయ్యాయి ఇంతలో సంపూర్ణ నిశ్శబ్దాన్ని అంధకారం ఆవరించింది కేవలం అంధకారమే మిగిలింది

మరుసటిరోజు ప్రభాత సమయంలో నిశ్చలశాంత, తనకర్తవ్యాన్ని నెరవేర్చి మురళివచ్చిన భక్తుణ్ణి తనచెంత చూచాడు. మానవి, పూజారి, తమ్ము తనరక్త బిందువులతో అభిషేకించి దూరమై పోవటాన్ని గుర్తించింది మానవులు, తమమార్గదర్శకుడు మానవకిరీటాన్ని త్యజించి పోయాడని పిలపించారు తుదకు అతని రక్తాభిషేక సంస్మరణం మాత్రం మిగిలాయి

(హిందీమాతృకనుండి)

రాజీనామా

(18-వ పేజీ తరువాయి

అమ్మాయిని ఇకివరకు చూడలేదు కాబోలు చాలా చక్కగా శాస్త్రీయంగా సంగీతం పాడుతుందని ఒకరూ, బి. యే సంగీతం గ్రూపుతోనే చదువుతూంది" అని ఇంకొకరూ అన్నారు

"ఓహో, అలాగా, ఈ మారు మన కాలేజీ తరపు ఉత్సవాల్లో "

"అదేనండీ, మేమూ అంటాం, కాని, మహామొగమాటం ఎవరికయినా మొగమాటం ఉంటే బాధలేదుగాని, సంగీతం వాళ్ళకి మొగమాటం ఉంటే ఎలాగండీ" అని, "ఆయ్యో, నిలబడిపోయేరు, మీకు ఆలస్యం అయిపోతూంది కాబోలని మళ్ళీ నమస్కారం చేసి కలవు పుచ్చుకొన్నారు ఈ మారు వాడికూడా నమస్కారం చేసింది ఆ అప్పుడే కలిగిన ఎలక్ట్రిక్ దీపం వెలుగులో, ఆమెకళ్ళలో ఆతనికి ఏదో విస్మృతమయినపూర్వానుభవ తటిల్లత తళుక్కున మెరిసినట్లయింది

ఆ రాత్రి ఆతనిపుస్తకం చదవడం ఏమీ సవ్యంగా జరగలేదు కొన్ని పేజీలు అలా అలా తిరగబడడం, మళ్ళీ, ఛ, ఛ ఏమీ సరిగా! అవగతం కావడం లేదని మొదటినుంచీ ఆరంభించడమూ, ఈ రకంగా గడిచింది కని ఆదివారాలు కూడా ఒకరకట గడవలేదు మరి పుస్తకం తియ్యడం లాభం లేదనట్లు తోచింది. కాంతిసేవు పడకకుర్చీలో కూర్చోడమూ, లేచి అటూ ఇటూ పచారు చేస్తూ ఉండడమూ మళ్ళీ కాంతసేవు కదలకుండాకూర్చోడమున్నూ

ఆతనిమనస్సులో ఏయే అభిప్రాయాలు తిరుగుడుపడుతూ ఉన్నాయో గాని, టైటిళ్ళ బిగ్గరగా ఇల్లు తెలుసుకొనిఉంటే ఎంత బాగుండును? అన్నాడొకమారు ఇంకొకమారు, కాలేజీ బంట్రోతుచేత కబురుపంపిస్తే అనుకొన్నాడు ఎలా అయితేనేం, కని ఆదివారాలు గడిచిపోయేయి. సోమవారంనాడు కాలేజీకి కొంచెం ముందుగానే వెళ్లేను. కాని అప్పటికి ఆమె రాలేదు సరిగా వేళకువచ్చి క్లాసులోకి వెళ్ళిపోయింది ఇంటర్వల్‌లో బంట్రోతుచేత చీటి రాసి పిలిపించేడు అసలే మొగమాటమేమో చాలా బితుకు బితుకుమంటూ వచ్చింది ఏదో కాలేజీకి సంబంధించిన ఉత్సవంలో! పాడమంటాడో, లేక మగపిల్లలతో కలిసి నాటకంలో వేషంవేయమంటాడో అని అనుమానిస్తూ

ఏమి మాట్లాడుకొన్నారో, ఇంటర్వల్ గంటా పూర్తిఅయిపోయింది ఇంకా మాట్లాడుకోవలసింది ఎంతో ఉన్నట్లుగానే కనిపించింది ఇద్దరికీ

వాడు ఏర్పడిన వారి పరిచయం క్రమంగా అనుబంధమయి దినదిన ప్రవర్ధమానము కాసాగింది కాలేజీలో అంతా ఎక్కువగా మాట్లాడుకోకపోయినా సాయంకాలం కలిసి షికారువెళ్ళడమూ, తరుచు ఆతనిబసకు ఆ అమ్మాయి వెళ్తూ ఉండడమూ, పైగా, ఆమెపైన్న కేస్తు కోపం లేదుకూడాను ఇవి అంతా ఒక మూడు మాసాలుకూడా పూర్తికాలేదు పెద్దగా ఆవులించి ఊరంతా నోరు తెరిచింది, చాలాకాలానికి పరిబడిన గ్రాసం దొరికిందని

ప్రజలందరికీ తెలియాలని, పత్రికలలో ప్రకటించి ఉపన్యాస వేదికలమీద గొంతు చించుకొని అరిచినా కొన్ని సంగతులు ప్రచారంకావు మరికొన్ని పాడ రసంకంటే, దాబానలంకంటే, తేడియా తరంగాలకంటె కూడా త్వరితంగా ప్రసరిస్తాయి

ఇంతగా కొడుతున్న వాసవి అసలు వాళ్లిద్దరూ పడిపట్టుకుండా ఉన్నారవ డానికి వీల్లేదు ఎంతేటంటే వాళ్ళకి తాము వింతగా చెప్పుకో బడుతున్నారు అన్న విషయాన్ని తెలియజెయ్యడానికే బస కంకణులయిన మహాత్ముల కొందరు లేక పోలేదు కాని చిత్రమేమిటంటే, ఈ రకమయిన వాతావరణంలోని ఉబ్బు ఎక్కువవుతున్నకొద్దీ వాణీ భూషణాలు మరీ సన్నిహితులుగా ప్రవర్తిస్తున్నారు వాణి అద్దెకున్న ఇల్లుగల అవిడ గట్టిగా కుండ పగలేసినట్టుగా చెప్పా లనుకొనీకూడా, "మా బంధువులు వస్తున్నారు మాకు ఇల్లు చాలకుండాఉంది, ఖాళీ చేసి యాక్కడికి అమ్మాయి' అంది వాణి మాట్లాడకుండా ఆ సమయానికి దారంటి వెళ్లిపోతున్న రెండు రిక్షాలవాళ్ళ, అప్పటికప్పుడు తన సామాను పట్టించుకొని శశిభూషణం ఇంటికి వెళ్లిపోయింది అదివరకల్లా తక్కిన లోకంముందు ఆమె మంచితనం గురించి వాదిస్తూ, ఆమెను అర్థంచేసుకోడానికి శాస్త్రయత్నం పడుతూండిన సుశీలా సుధీంద్రలకికూడా ఆమెయెడల వల్లమాలిన ఆగ్రహంవచ్చింది అంతేగా బసమార్చాలంటే తెమయిస్తులేవూ? అధమం పలహారయినా అడగకూడదూ? అంతగర్వంగా ఉన్నప్పుడు అనుభవించ వలసిందే, అని పించింది

వాళ్ళకి ఏమిటి కాలేజీలోని యావన్మందికీ ఎందుకో తమకే తెలియని ఆగ్రహావేశం ఆవిర్భవించింది తత్కాలానికి ధర్మప్రవర్తకులయిన ఒక పదిమంది యువకతరంగాలు బట్టుగా ఆ విధినుండా బయలుదేరారు తీరా ఇంటిదగ్గరకి వచ్చేక ఏం చేయాలో తోచక బిగ్గరగా వెకిలినవ్వు నవ్వుకొంటూ వెళ్ళిపోయేరు

ఆ మర్నాడే కాలేజీలో శశిభూషణాన్ని ప్రిన్సిపాలు పిలిపించి "మీతో కొంచెం ప్రత్యేకించి మాట్లాడవలసి ఉంది" అనడంతోనే భూషణం ఆతను మాట్లాడబోయే సంగతీ, తన సమాధానమూ సర్వమూ సిద్ధం చేసుకొన్నవాడులా మాట్లాడసాగాడు. "అంత మరేమీ ప్రత్యేకించి అక్కర్లేదులెండి, ఇది అందరూ అనుకొన్నమీదటే మీకు తెలిసి ఉంటుంది నాకు తెలుసును, నాది ఒక రకంగా పొరపాటే "

అంతలో ప్రిన్సిపాలుగారు ఏదో మాట్లాడబోతూ ఉంటే 'మరి నన్ను చెప్పనియ్యండి, పొరపాటంటే నేను మీరు అర్థం చేసుకొన్నరీతిని పొరపాటనుకోవడం లేదులెండి. ఏదయినా నువంత ఈ అంకంలో, ఇంకా మాట్లాడబోయే ముందు మీరు నా ఈ రాజీనామాను అంగీకరించవలసి ఉంటుంది," అని టేబులోని కాగితంతీసి టేబిలుమీద పెట్టేడు.

ప్రిన్సిపాలుగారు తన చిట్టచివరికి ఉపయోగించవలసిన అస్త్రం ఈ విధంగా తనకే ఎదురు తిరగడంవల్ల కలిగినగాఢ రాహిత్యాన్ని, "ఎందుకండీ, అంత తొందర పడడం? ఇప్పుడు నేనన్నది ఏమిటంటే, మీరు అవివాహితులు.. "

ఆయన వ్యాఖ్యానికి సమగంలో అడ్డుతగిలి శశిభూషణం 'క్షమించాలి, ఆ వాక్యం అక్కడితో అలా ఆపెయ్యండి, మీ ఉద్దేశం నాకు తెలుసును, ఎక్కువమాట లెందుకు? ఆ అమ్మాయి నా కూతురు. ఇన్నాళ్ళూ ఈ మాట నాపాటంగా చెప్పుకోక పోవడంవల్ల ఇంతవరకూ వచ్చింది "

ప్రిన్సిపాలు ఒక రెండు నిమిషాలు ఊరుకొని, 'అలా అయితే మరి కావలసిందేముంటుంది? మీ మాట మమ్మాటికి నిజం. నాకేం అనుమానం లేదు అయితే ఇటువంటి సందర్భంలో మీరు రిజైను చెయ్యడం దేనికి? కావాలంటేలేక కాలేజీలో ఎవరికి ఎటువంటి దురభిప్రాయం మిగలకుండా . "

తనకి నా యెడల ఉన్నదయకి కృతజ్ఞుణ్ణిగాని, క్షమించండి, నాకు మరి ఈ వుద్యోగం చెయ్యాలని లేదు కాక, ఇటీవల నా ఆరోగ్యం కూడా ఏమీ బాగుండడంలేదు. ద్దరం కలిసి వాళ్ళమ్మగారికి వెళ్ళిపోతాం. ఈ వుద్యోగం చెయ్యకపోయినా, నా కొద్దిపాటి అవసరాలకి తగిన పైకం నాకు ఉండను తమకు తెలుసును కదూ" అన్నాడు

కాని ఎంతో స్వష్టంగా సంగతి సందర్భాటు చెప్పేవనుకొన్నా, ప్రిన్సిపాలుగారికి ఇంకా అనుమానా లుండిపోయేయన్న సంగతి గమనించి భూషణం, 'నాకథ చరిత్రమంతా చెప్పడం అనవసరం కాని, కొన్ని సంగతులుమాత్రం చెప్పాలనుకొంటున్నాను నా చిన్నతనంలో, అప్పుడు నాకు ఇరవై, ఇప్పుడు ముప్పై ఏడు, ఆ అమ్మాయికి పదిహేడు, అప్పటి నా ప్రణయకాండకు ఆగ్రహించిన నా స్నేహితురాలి బంధు సముద్రులు కత్తితో బలంగా తలమీదకొట్టారు వెబ్బలగాయాల్నివయమయినా పెనుకటి జీవితానికి సంబంధించిన జ్ఞాపకశక్తి చాలా వరకూ నశించింది ఒక సంవత్సరం చిత్తచాంచల్యంకూడా కలిగింది తరవాత రెండేళ్ళు మా ఊళ్ళో ఉన్నతరవాత నాస్థితి పరిణితి చక్కబడింది అప్పుడు మళ్ళీ ఆగిపోయిన చదువును పూర్తిచేసుకొని, నాఖరీ చేయవలసిన అవసరం లేకపోయినా ఏదో వ్యావృత్తి కోసమని ఈ ఉద్యోగంలో ప్రవేశించాను. ఈ సమయాన నేను మాటికి మారుపాళ్ళూ తల్లిపోలికగలిగిన అసలు ఆమె ఈ పరికి పూర్తిగా మారిపోయిఉండవచ్చునన్నకొని అప్పుడు నాకు పరిచితమయిన ఆ ఆకృతిని ప్రతిబింబంవంటి వానిని చూసేవరకూ, ఆలా కొన్ని మించిపోయేమ నమస్కారం మరి సెలవు "

"అంతా బాగానే ఉందిగాని, ఇప్పుడు రాజీనామా అన్నదే నాకు ఏమీ . "

మరినన్ను క్షమించాలి, నేను శాస్త్రీయన్ని మార్చుకోలేను ఇదేం అల్లుడు అలిగి వెళ్ళిపోవడం వంటిదేం కాదుకదా, మీరు నా రిజిగ్నేషను ఎల్లాగూ ఆమోదిస్తారు అంతేనరకూ, నేనుండడం దేనికి మరి ఈ రాత్రే నేను బయలుదేరి పోవాలనుకొంటున్నాను మాయింటి తాళాలు మా డిమాన్‌స్ట్రేటరు పంకేశ్వరరావు చేతికిస్తాను. నా దగ్గరనున్న కాలేజీ పుస్తకాలూ అవీ అప్పజెప్పేస్తాడు ఎమయినా నా లేకపోతే నా తక్షణం లో తీసుకొంటారు. మరొక్క చిన్నకోరిక ఆతని చేతికి 'రాజీనామా కాక రాజీనామా' అని ఒక కథ చిత్రప్రతి ఇచ్చేను. అది ఆతను పొరపాటుపడ్డాడు. దాన్ని తప్పకుండా మన కాలేజీ పత్రికలో ప్రకటించాలని కోరిక నమస్కారం-"

అంతేనండీ' అన్నాక్కు డిమాన్‌స్ట్రేటరుగా పడిఉన్నవాడికి కాస్త జాతకంయోగించిందంటే పంటనే ఈ రూపంగా ద్యోగధనంకూడా అయింది. అంతే, గ్రహబలం చాలకపోతే అల్లాగే అవుతుందండీ' అన్నారు కొందరు విజ్ఞులు ఆ మర్నాటినుండీ నాణీ శశిభూషణాలు కనబడక పోవడంతో

ఆ తర్వాత వాళ్ళద్దరినుగురించీ అనేకమయిన కీడు వదంతులు చెలరేగేయి, కాని, మరి కొద్దిరోజుల్లోనే, అంటే కాలేజీ పత్రికలు ప్రకటితమయేలోపుగానే, ఆతని కథ ప్రజలనోళ్ళలో బడిపాతబడిపోయింది ఆతను ఒక్క ప్రిన్సిపాలుగారికి పంకేశ్వరరావుకి! మాత్రమే యథార్థ పరిస్థితి చెప్పినప్పటికీని-



The PROVED

FIELD-MARSHALL

DIESEL TRACTOR

A fine 38/40 B H P Diesel tractor for agricultural purposes using inexpensive diesel fuel. The tractor for continuous service and real hard work

MORE WORK FOR LESS COST!

FIELD MARSHALL

MARSHALL SONS & CO (INDIA) LTD

CALCUTTA BOMBAY MADRAS NEW DELHI BANGALORE

PARIMALA BETTI NOT POWDER

మీ మనసుకు సంతోషము కలిగించే T.P. పరిమళ వక్కపొడి వాడండి మంచి సిటికె వక్కలతోను, చిరకర్పూరములతోను తయారుచేయబడినది

100 కాని పొట్లానికి 10-0 మాత్రము

మరియు ... పాసనశైలములు, హెర్బాయిల్స్ బీడాకు సాలా పల్లుపొడి వస్తువులు మావద్ద తయారుచేయబడుచున్నవి

పేలుకుబడిగల పేజంట్లు కావలయును.

TPM CO., TIRUMALAIRO

సుధాచంద్రికా

ఉమ్మి శరీరకు ఒక్కరోజులో గుణము

క్షీరసముద్రం ఫార్మసీ

రాజమండ్రి



13రిస్టువాచిసెజు 5 సం॥ లు గ్యారంటి.

నగం ధరలకు నూతన సంవత్సరపు తగ్గింపు ఒక నెలకు మాత్రమే



వెనుకటిధర	కొత్తధర	
వైర్లెట్ క్రోం కేసు	రు 26/	13/
సుపీరియర్	రు 30/	15/
గోల్డెన్ కేసు	రు 34/	17/
సెండర్ సెకండ్ నికిల్	38/	19/
గోల్డెన్ కేసు	రు 44/	22/
15 జాయల్సు క్రోం కేసు	70/	35-
అలారం టైంపీసులు		
4 రయలు	రు 28	14/
5" రిపీటర్ అలారం	రు 38/	18/
శ్రేష్ఠమైన రకము	రు 50/	25/

మాడల్ వెచ్ సప్లయర్సు, పో బా నెం 8772 కలకత్తా

DHOLE & CO'S NEEM OINTMENT FOR ITCHES & SORES

BARNAGORE • CALCUTTA